క్లుప్తంగా

ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న రావుల రాజబాబు

ఇల్లందకుంట: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు రావుల రాజబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర సాధన కోసం 2001 నుంచి అహర్నిశలు కృషి చేసిన ఉద్యమకారులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఉద్యమ సమయంలో ప్రజల్ని చైతన్యపరిచేందుకు ఎంతో కృషి చేసిన చరిత్ర ఉద్యమకారులదని, ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించి సంక్షేమబోర్డు, కమిటీ ఏర్పాటు చేయాలని, రూ.25 వేల పెన్షన్ అమలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రేణికుంట రవీందర్, పెద్ది కుమార్, రావుల రాజేందర్, సరిగొమ్ముల సదానందం, కుమార్ సంపత్, శంకర్, రాములు, ఆనంద్, మొండి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ శిరీష

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో ఆదివారం కరీంనగర్ రాజరాజేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శిరీష కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ సంజీవరెడ్డి, నాయకులు వీర్ల హన్మంతరావు, పలువురు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

చిగురుమామిడి: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటోబోల్తా పడిన ఘటన చిగుమామిడి శివారులతో ఆదివారం సాయంత్రం జరిగింది. వరి నాటు వేసే కూలీలు ఆటోలో మండల కేంద్రం నుంచి కరీంనగర్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగిన ఈ ప్రమాదంలో కృష్ణా జిల్లాకు కందుల సురేష్(35) మృతి చెందాడని, గాయాలపాలైన ముగ్గురిని 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

పద్మనాయక వెలమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం

కరీంనగర్: పద్మనాయక వెలమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ముకరాంపురలోని పద్మనాయక మినీ కల్యాణ మండపంలో అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. వార్షిక నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ఎజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధాన హాలును ఏసీ హాలుగా పునఃనిర్మాణం చేసేందుకు సహకరించిన దాతలను సన్మానించారు. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్నందున.. హాల్ నిర్మాణం కొనసాగుతున్నందున మరో నాలుగు నెలల పదవీకాలం జనరల్ బాడీలో ఏకగ్రీవంగా పొడిగించారు. చీటి ప్రకాశ్‌రావు, గండ్ర సంపత్‌రావు, బోయినపల్లి భూపతిరావు, నిమ్మనేని భీంరావు, జువ్వాడి అనిల్‌రావు, వాలా శంకర్‌రావు, చిట్నేని మోహన్‌రావు, సుంకిశాల సంపత్‌రావు, జూపెల్లి మాధవరావు, చిట్నేని రఘురాంరావు, జోగినపల్లి రాజగోపాల్‌రావు, పల్లేపాటి వేణుగోపాల్‌రావు, అయిల్నేని సుధాకర్‌రావు, గండ్ర మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ పేరిట సైబర్ మోసం

కరీంనగర్‌రూరల్: సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారు. ఎస్‌బీఐ యోనో పేరిట రివార్డులు ఇస్తున్నామంటూ వాట్సాప్ గ్రూప్ మెసెజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారు. ఎస్‌బీఐ ఖాతాదారులు ఆ లింక్ ఓపెన్ చేయగానే ఖాతాలు హ్యాక్ అవుతున్నాయి. నగునూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరిట గ్రామంలోని అన్ని వాట్సాప్ గ్రూపుల్లో మెసెజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారు. గతంలో కూడా పీఎం కిసాన్ పేరిట పలువురు మోసపోయారు. లింకులు ఓపెన్ చేయగానే వారి సెల్ వారి అనుసంధానంలో లేకుండా పోయింది. కొత్తగా ఆదివారం ఎస్‌బీఐ యోనో పేరిట ఎస్‌బీఐ రివార్డులు రూ.5,687 విజయవంతంగా యాక్టివెట్ చేయబడిందని, ఈరోజు గడువు ముగుస్తుందని, ఇపుడు ఎస్‌బీఐ రివార్డులు ఏపీకే ద్వారా రిడీమ్ చేసుకోవాలని ఏపీకే లింకును కూడా పంపించారు. మీ ఖాతాలో నగదు డిపాజిట్ చేయడం ద్వారా మీ రివార్డును క్లయిమ్ చేసుకోవాలని మెసెజ్‌లు రావడంతో.. కొందరు ఈ మెసెజ్‌లు ఓపెన్ చేయడానికి ప్రయత్నించారు. ఎంతమంది ఏపీకే లింకును ఓపెన్ చేసి హ్యాకుకు గురయ్యారో తెలియాల్సి ఉంది. సంబంధిత అధికారులు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నా.. నేరగాళ్లు మాత్రం కొత్త తరహాలో ప్రజలను మోసగిస్తున్నారు. బహుమతుల పేరిట, గిఫ్ట్ ఓచర్ల పేరిట తమ పని కానిచ్చేస్తున్నారు.

- డ్రైనేజీల్లో కరెంట్‌పోల్స్
- పొంచి ఉన్న ముప్పు
- పట్టించుకోని అధికారులు



సర్వీస్ రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్స్, పోల్స్

హైవే పనులు.. అస్తవ్యస్తం

మానకొండూర్: నేషనల్ హైవే పనులు అనగానే నిబంధనల ప్రకారం పద్ధతి ప్రకారం పనులు జరుగుతాయని అందరు అనుకుంటారు. కానీ దానికి విరుద్ధంగా పనులు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి నిర్మించేది ప్రయాణం సాఫీగా సాగడానికి. అలాంటి రోడ్డును ఆనుకొని కరెంట్ పోల్స్ ఏర్పాటు చేస్తున్నారు. మానకొండూర్ మండల పరిధిలోని చెంజర్లలో నేషనల్ హైవే 563 రహదారి పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రామం వద్ద రహదారికి ఇరువైపుల సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేశారు. వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు పక్కనే డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నిబంధనలు పాటించకుండా డ్రైనేజీలో పోల్స్ ఏర్పాటు చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. నీరు వెళ్లకుండా విద్యుత్ స్తంభాలు అడ్డంకిగా మారుతాయని, కొన్నిచోట్ల సర్వీస్ రోడ్డుపై టవర్స్ వేయడంతో వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వాపోతున్నారు. వీటిని తొలగించాలని కలెక్టర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు విన్నవించారు. సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే నేషనల్ హైవే అధికారులకు లేఖ రాశారు. అస్తవ్యస్త పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనమని, మిషన్ భగీరథ పైపులైన్లు వేసేందుకు ఖాళీ స్థలం లేకపోగా భూమిపై భాగం నుంచి మిషన్ భగీరథ పైపులైన్లు ఏర్పాటు చేయాల్సిన దుస్థితి నెలకొందని, చెంజర్ల వద్ద నేషనల్ హైవే పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని స్థానికుల ఆరోపణలు, సర్వీస్ రోడ్డుపై డ్రైనేజీలో ఏర్పాటు వేసిన విద్యుత్ టవర్స్, పోల్స్‌ను వెంటనే తొలగించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



గాగిరెడ్డిపల్లి గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఎల్లమ్మ, పోచమ్మ బోనాలు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మేరుగు వెంకటేశం, ఉపాధ్యక్షుడు బత్తిని అనిల్, మాజీ సర్పంచ్ సన్నీల్లా వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఆదివారం డప్పు, చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు చందబోయిన సంపత్, ఉపాధ్యక్షులు నక్క ఓదెలు, ఎల్లయ్య, పర్శరాములు పలువురు పాల్గొన్నారు.



లంబాడిపల్లిలో మొక్కులు చెల్లిస్తున్న మహిళలు



గంగాధర: కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన యువకులు

కేంద్ర మంత్రికి సన్మానం

గన్నేరువరం: మండల కేంద్రం నుంచి కరీంనగర్‌కు వెళ్లడానికి మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీ నెరవేరబోతున్న సందర్భంగా మండలంలోని నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బండి సంజయ్‌కుమార్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డాక్టర్ పుల్లెల పవన్‌కుమార్, నాయకులు సొల్లు అజయ్‌వర్మ, మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు పుల్లెల జగన్మోహన్, పుల్లెల రాము, గర్శకుర్తి ప్రవీణ్, కూన మహేష్ కలిసి శాలువా సన్మానించారు.

బీజేపీలో చేరిక

గంగాధర: మండలంలోని రంగరావుపల్లి, తాడిజర్రి గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఆదివారం కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారికి మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: పార్టీలో చేరిన నాయకులు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తికి చెందిన కూన సంతోష్‌కుమార్ కేంద్రహోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆదివారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంతోష్‌కుమార్‌కు బండి సంజయ్‌కుమార్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంతోష్‌కుమార్ వెంట నాయకులు శ్రవణ్, గట్టు ఎల్లయ్య, నడిగొట్టు కిరణ్ పలువురు పాల్గొన్నారు.

మార్కెటింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ

కరీంనగర్ అర్బన్: వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సానుకూలంగా స్పందించారని టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి తుమ్మల రాగా.. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జగదీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెటింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. రెండు రోజుల్లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తామని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాగి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మారు పాక రాజేశ్ భరద్వాజ్, నాయకులు రమేశ్‌గౌడ్, పోలు కిషన్, కామ సతీశ్‌పటేల్, అజ్గరుద్దీన్, కరుణాకర్, లవకుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రితో జగదీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి

నియామక ప్రక్రియ చేపట్టండి

గ్రామ పాలనాధికారుల నియామకం తక్షణమే చేపట్టాలని పూర్వ వీఆర్వో, వీఆర్ఏల సంఘం నేతలు మంత్రి తుమ్మలను కోరారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షకు మంత్రి రాగా.. రాత పరీక్షలో అర్హులైన వీఆర్వో, వీఆర్ఏలు వినతిపత్రం సమర్పించారు. ఎస్.రేవంత్, జి.నవీన్‌కుమార్, హరీశ్, మమత, చందన, కిరణ్, సంపత్‌వర్మ, వెంకట్‌రెడ్డి, శరత్, ఆంజనేయప్రసాద్ తదితరులున్నారు.

నియామకం



వెంకన్నకు నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు దేవన్న

గన్నేరువరం: మున్నూరుకాపు సంఘం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన గంప వెంకన్న నియామకమయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దేవన్న ఆదివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నియామకపత్రం వెంకన్నకు అందజేశారు. మున్నూరుకాపు సంఘం సంక్షేమం, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

25న అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం వ్యవసాయమార్కెట్‌లో 25న అంబేడ్కర్ యువజన సంఘం శంకరపట్నం కమిటీ ఎన్నిక ఉంటుందని మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ అధ్యక్షతన జరిగే కమిటీ ఏర్పాటుకు మండలంలోని అంబేడ్కర్‌వాదులు హాజరుకావాలని కోరారు.

వికాస తరంగిణి కమిటీ



వికాస తరంగిణి నూతన కమిటీ

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవెంకటాద్రినగర్‌లోని శ్రీవేకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదండి శ్రీరామన్నారాయణ మంగళశాసనంలతో నిర్వహించే జమ్మికుంట వికాస తరంగిణి పట్టణశాఖను ఆదివారం ఎన్నుకున్నారు. వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్స్‌గా బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్స్‌గా డా. ముక్క శరత్‌బాబు, గుండ శ్రావణ్‌కుమార్, సంస్కార్ వికాస్ కోఆర్డినేటర్స్‌గా ముస్కె వీర్రాజు, రామడుగు రవీందర్‌రావు, ప్రజ్ఞా వికాస్‌గా కూరపాటి రాజ్‌కుమార్, మూసపూరి కుమార్, యువ వికాస్‌గా ఐత ధర్మతేజ, చింతల కౌశిక్, ట్రెజరర్‌గా అంతం రాజిరెడ్డి, పబ్లిక్ రిలేషన్ వికాస్ కోఆర్డినేటర్స్‌గా ఏదులాపురం వెంకటేష్, శీలం శ్రీనివాస్, మహిళ వికాస్‌గా కర్ర రజితాదేవి, ఎలవేన మల్లేశ్వరి, అడ్వైజర్స్‌గా గూడిపాటి వీరారెడ్డి, ఐత రమేశ్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ముక్కా జితేంద్ర గుప్తా, అర్చకులు కృష్ణామాచార్యులు, వేణుగోపాలచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిక్షణ



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో 23 నుంచి జూలై 2వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ ఇవ్వనున్నానమి యోగా గురువు గోపు శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 7గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు వ్యాయామాలు, ఆసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం నేర్పించనున్నామని, యోగాసాధకులు మ్యాట్ లేదా టవల్, మంచినీళ్ల బాటిల్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.



జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి–రామన్నపల్లి మధ్య కాలువ సమీపంలో బీటీ రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. రాత్రివేళ వాహనదారులు ప్రమాదాలబారినపడే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా గుంతను పూడ్చివేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

మట్టి తవ్వకాలు అడ్డుకున్న గ్రామస్తులు

జమ్మికుంటరూరల్: నల్లమట్టి తవ్వకాల వ్యాపారం జోరుగా సాగుతోంది. మండలంలోని కోరపల్లి గ్రామంలోని నాగుల చెరువులో నల్లమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆదివారం అడ్డుకున్నారు. కోరపల్లిలో ఫిషర్‌మెన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేశ్, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. కాంట్రాక్టర్ రవీందర్ చెరువు మట్టి తీసేందుకు పర్మిషన్ ఉందని తెలుపుతున్నప్పటికీ ఎలాంటి అధికారిక ఆధారం చూపించడం లేదు. గ్రామ కార్యదర్శి రామారావును సంప్రదిస్తే ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. గ్రామ అవసరాల కోసం ఉపయోగించాల్సిన మట్టిని ఇతర జిల్లాలకు అమ్ముకొని రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. సెలవు దినాల్లో అధికారులు ఉండరనే నెపంతో అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడంలేదన్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకొని బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చెరువు వద్దకు చేరుకొని మట్టి తవ్వకాలను నిలిపి వేశారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు అవసరాలకు మట్టి ఉపయోగించాలన్నారు.



మట్టి తవ్వకాలు అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

రైతు ఆత్మహత్యాయత్నం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలో ఓ రైతు మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన ఆదివారం జరిగింది. గ్రామస్తులు, బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. సింగాపూర్ శివారులోని డీబీఎం–14 ఏ కింద 87 సర్వే నంబర్లో ఎస్సారెస్పీ స్థలం ఉంది. పలువురు ఆ స్థలం నుంచి మట్టి తీస్తుండగా, బాలమల్లు అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సారెస్పీ అధికారులు స్థలాన్ని సర్వే చేయడంతో పాటు మట్టి తీయకూడదని సూచించారు. అయినా మళ్లీ మట్టిని తీయడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదు. మట్టి తవ్వకాలను అడ్డుకుంటుంటే తనపై దాడికి దిగడంతో మనస్తాపానికి గురైన బాలమల్లు పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సీఐని వివరణ కోరగా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

తుమ్మన్నపల్లిలో రోడ్డు ప్రమాదం

హుజూరాబాద్‌రూరల్: వరంగల్–కరీంనగర్ ప్రధాన రహదారి మండలంలోని తుమ్మన్నపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామ శివారులోని ఐస్‌క్రీమ్ బండిని గుర్తు తెలియని లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఘటనలో ఆటో బోల్తాపడగా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

ముగ్గురిపై కేసు

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లెలో క్వారీ నిర్వహణ కొనసాగాలంటే ప్రతినెలా డబ్బులు ఇవ్వాలని బెదిరించిన అదే గ్రామానికి చెందిన ముగురిపై ఆదివారం కేసు నమోదు చేశామని ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. 21న ముగ్గురు క్వారీ వద్దకు వచ్చి బెదిరించారని, రూ.రెండువేలు డిమాండ్ చేసి తీసుకెళ్లారని క్వారీ సూపర్‌వైజర్ దేశ్ముఖ్ చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని ఎస్సై తెలిపారు.



తెలంగాణ వైభవం పుస్తకం ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ సునీల్‌రావు, కవులు

కరీంనగర్‌లో సాహితీ చైతన్యం

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లో సాహితీ చైతన్యం చాలా ఉందని కరీంనగర్ మాజీ మేయర్ సునీల్‌రావు అన్నారు. సమైక్య సాహితీ ఆధ్వర్యంలో యోగా సంపత్‌కుమార్ రచించిన తెలంగాణ వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ.. నాదస్వర సులువైన భాష తెలంగాణ భాషగా పాఠ్య పుస్తకాల్లో రావాల్సిన అవసరముందన్నారు. రాజారాంమోహన్‌శర్మ పుస్తక సమీక్ష చేస్తూ తెలంగాణ మట్టి పదాల వాసనే పుస్తకమని అభివర్ణించారు. సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవులు గండ్ర లక్ష్మణరావు, అనంతాచార్య, వేణశ్రీ, కొత్త అనిల్‌కుమార్, కాందూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రామడుగు: వెలిచాలలో కప్పతల్లి ఆట ఆడుతున్న చిన్నారులు



గంగాధర: కొండన్నపల్లిలో...

వానలు కురువాలని..

రామడుగు: వర్షాలు కురవాలని మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన చిన్నారులు ఆదివారం కప్పతల్లి ఆడారు. శ్రీలక్ష్మీనృసింహ ఆలయం వద్ద పూజలు నిర్వహించి, ఇంటింటికి తిరిగారు. ఇంటికి వచ్చినవారికి నీరుపోశారు.

గంగాధర: మండలంలోని కొండన్నపల్లి గ్రామానికి చెందిన పలువురు చిన్నారులు ఆదివారం కప్పతల్లి ఆడారు. ముందు మురిపించిన వానలు మళ్లీ కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, పత్తి మొలకలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరుణుడు కరుణించాలని ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లి ఆడారు.